మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 168
పేజీలు : 3

మంగళవారం 13 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## టి మీడియా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**టీ మీడియా, జనవరి 12,చిన్నంబావి :**
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్ లో సోమవారం రోజు ఎస్ఐ ఎ. నాగరాజు చేతుల మీదుగా మండల టీ- మీడియా రిపోర్టర్ రమేష్ నాయుడు కలిసి టీం మీడియా న్యూస్ నూతన 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై ఏ నాగరాజు. మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో పత్రిక మీడియా కీలకపాత్ర పోషిస్తుందని బడుగు. బలహీన వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా సంస్థలకు ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని టీ, మీడియా సంస్థ ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తోపాటు పోలీస్ అధికారులు మహేష్, రవి, పార్వతి మేడం. పాతికేయులు రమేష్ నాయుడు డేగ శేఖర్, పరమాళ్ళ వెంకటేష్, పాల్గొని నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వదిలిన నీటిని వాడుకుంటే తప్పేంటి

- ముఖ్యమంత్రి చంద్రబాబు

**టి మీడియా, జనవరి 12, అమరావతి :**
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి వివాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి స్పందించారు. హెచ్ఓడీలు, సెక్రెటరీలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు, ఇది పూర్తి అయితే దక్షిణ భారత్‌లో ఏ రాష్ట్రం మనతో పోటీ పడలేదని పేర్కొన్నారు. ప్రతీ ఏటా 3 వేల టీఎంసీల మేర నీరు వృథగా సముద్రంలోకి వెళ్తుంది.. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వటం ద్వారా శ్రీశైలంలోని నీటిని పొదుపు చేసి రాయలసీమకు ఇస్తున్నాం.. నల్లమల సాగర్ ద్వారా రాయలసీమ, ప్రకాషం తదితర ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంది అని చంద్రబాబు తెలిపారు. ఇక, ఈ ప్రాజెక్టు ద్వారా ఎవరికీ నష్టం లేదు.. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్ కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటి అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీళ్లు తెలంగాణ రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుంది.. తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు నేనెప్పుడు అడ్డు చెప్పలేదన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు అన్నారు. పుష్కరాల్లోగా పోలవరం ప్రాజెక్టును నిర్మించి జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.అలాగే, అమరావతిని స్మశానం అని, ఎడారని ఎగతాళి చేశారు.. కానీ ఇదో స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం.. అమరావతి ప్రపంచంలోనే స్ఫూర్తిదాయకమైన ప్రాజెక్ట్.. ల్యాండ్ పూలింగ్‌కు రైతులు బాగా స్పందించారు.. 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని తెలిపారు. అలాగే, భోగాపురం ఎయిర్ పోర్టు కూడా త్వరలోనే జాతికి అంకితం చేస్తాం.. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్ర సహకారంతో రూ.12 వేల కోట్ల సాయంతో దానిని కాపాడుకున్నాం.. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ ఆ ప్లాంట్ ను నిలబెట్టి తీరుతాం.. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఏపీకే వచ్చాయని చంద్రబాబు చెప్పుకొచ్చారు.



# దివ్యాంగులను పెళ్లి చేసుకుంటే ఆర్థిక సాయం చేస్తాం

## సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా, జనవరి 12, హైదరాబాద్ బ్యూరో :**
దివ్యాంగులకు మానవీయకోణంలో సహకారం అందిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి రూ. 50 కోట్లతో దివ్యాంగులకు పరికరాలు అందించామని తెలిపారు. ప్రజాభవన్?లో సోమవారం 'బాల భరోసా', 'ప్రణామ్ డే కేర్ సెంటర్లను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహ, సీతక్క హాజరయ్యారు.

**దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే రూ.2 లక్షల ఆర్థిక సాయం**
కుటుంబసభ్యులను ఆదరించినట్లు దివ్యాంగులను చూస్తున్నామని, ప్రభుత్వం వారి కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమమే ఉదాహరణ అని రేవంత్ రెడ్డి అన్నారు. దివ్యాంగులను దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే రూ.2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని, దివ్యాంగులను ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తామని హామీ ఇచ్చారు. క్రీడల్లో రాణించిన దివ్యాంగులకు ఉద్యోగాలు ఇస్తామని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకుని దివ్యాంగులు ఎదగాలని తెలిపారు. ఈ ప్రాంతంలో దివ్యాంగులకు స్ఫూర్తి జైపాల్‌రెడ్డి అని అన్నారు.

**ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం**
ట్రాన్స్‌జెండర్స్‌కు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని సీఎం గుర్తు చేశారు. కార్పొరేషన్‌లో కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్ జెండర్‌ని నామినేట్ చేయాలని, మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్ జెండర్‌ని నామినేట్ చేయాలని కోరారు. ట్రాన్స్ జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకునే అవకాశం ఇవ్వాలని, ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తామని స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నామని అన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులపై బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని ప్రశ్నించారు.

**ప్రభుత్వానికి ధర్మగంట ఉంటుంది - ఎవరు కొట్టినా వింటాం**
రాష్ట్రంలో ఉన్న ప్రతిఒక్కరికీ వైద్యం అందించాలనేదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్న రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సమాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుందని అన్నారు. 100 ఏళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కులగణన జరిగిందని గుర్తు చేశారు. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలని, తమ ఒత్తిడితోనే కేంద్రం కులగణన చేస్తుందని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ధర్మగంట ఉంటుందని, ఎవరు కొట్టినా వింటానని వెల్లడించారు. ఎక్కడికి వెళ్తే సమస్యలు పరిష్కారమవుతాయో ప్రజలకు తెలుసునని, సమస్యలు పరిష్కరించే వ్యవస్థలను నిర్మించామని వివరించారు.దివ్యాంగులకు మానవీయకోణంలో సహకారం అందిస్తున్నాం. రూ. 50 కోట్లతో దివ్యాంగులకు పరికరాలు అందించాం. దివ్యాంగులను దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే రూ.2 లక్షల ఆర్థిక సాయం అలాగే దివ్యాంగులను ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తాం. ట్రాన్స్‌జెండర్స్‌కు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కార్పొరేషన్‌లో కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్ జెండర్‌ని నామినేట్ చేయాలి. మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్ జెండర్‌ని నామినేట్ చేయాలి. ట్రాన్స్ జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకునే అవకాశం ఇవ్వాలి. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది."- రేవంత్ రెడ్డి, సీఎం

**దివ్యాంగుల కోసం జీవో నంబర్ 34**
కేవలం రెండు సంవత్సరాల్లోనే దివ్యాంగుల కోసం రూ.100 కోట్లు ఖర్చు చేశామన్న భట్టి విక్రమార్క గత ప్రభుత్వం దివ్యాంగుల కోసం కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేసిందని తెలిపారు. దివ్యాంగుల బాధ్యతను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. దివ్యాంగుల కోసం జీవో నంబర్ 34ను తీసుకొచ్చామని, పని చేసిన చోటే పదోన్నతి వచ్చేలా దివ్యాంగుల కోసం జీవో తెచ్చామని వెల్లడించారు.






## 18న మేడారంలో కేబినెట్ సమావేశం

**టి మీడియా, జనవరి 12, హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశానికి సంబంధించి వినిపిస్తున్న తాజా సమాచారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈనెల 18వ తేదీన రాష్ట్ర కేబినెట్ భేటీ కానుంది. అయితే, ఈ సమావేశం నిర్వహణ వేదిక విషయంలో ప్రభుత్వం ఒక వినూత్న నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా సచివాలయంలో జరిగే ఈ అత్యున్నత స్థాయి సమావేశాన్ని, ఈసారి ములుగు జిల్లాలోని ప్రసిద్ధ గిరిజన క్షేత్రమైన మేడారంలో నిర్వహించేందుకు ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర త్వరలోనే ప్రారంభం కానున్న నేపథ్యంలో, అక్కడే మంత్రిమండలి సమావేశం నిర్వహించడం ద్వారా పండుగ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించవచ్చని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణలో త్వరలో జరగనున్న శాసనసభ బడ్జెట్ సమావేశాల తేదీలను ఖరారు చేయడంతో పాటు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి , వివిధ శాఖల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలపై మంత్రిమండలి సమగ్రంగా చర్చించనుంది.అలాగే, మేడారం జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, నిధుల విడుదల, భద్రతా ఏర్పాట్లపై ఈ భేటీలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో కేబినెట్ సమావేశం నిర్వహించడం ద్వారా పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే కాకుండా, గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటిచెప్పాలని రేవంత్ రెడ్డి సర్కార్ యోచిస్తోంది. ఈనెల 18న జరిగే ఈ భేటీ తర్వాత రాష్ట్రానికి సంబంధించి మరిన్ని కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా

- కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు
- సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా, జనవరి 12, హైదరాబాద్ బ్యూరో :**
ఉద్యోగులే తమ సారథులు, వారధులు అని సీఎం రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన అప్పులు తీర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరన్న ముఖ్యమంత్రి, రాష్ట్రాన్ని నడిపేది 10.50 లక్షల మంది ఉద్యోగులని, ఉద్యోగులు సరిగా పని చేయడం వల్లే పథకాలు సరిగా అమలు అవుతున్నాయని కితాబిచ్చారు. హైదరాబాద్?లోని సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ 2026 డైరీ అండ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి రేవంత్? రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఆయనతో పాటు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12 వేల కోట్ల మేర పెండింగ్? ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే కావాల్సిన నిధులు అవే వస్తాయన్నారు. పన్నులు పెంచాల్సిన అవసరం లేదని, సరిగా వసూళ్లు చేస్తే చాలన్న సీఎం, చాలా మందిని పన్ను కట్టాలని ఉద్యోగులు అడగట్లేదన్నారు. ఈ క్రమంలోనే ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఈ కార్యక్రమానికి వచ్చినట్లు చెప్పిన రేవంత్? రెడ్డి, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఈ కార్యక్రమానికి వచ్చినట్లు సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12 వేల కోట్ల మేర పెండింగ్ ఉన్నాయి. గత ప్రభుత్వం వదిలివెళ్లిన అప్పులు తీర్చేందుకు కృషి చేస్తున్నాం. ఉద్యోగుల్లో కూడా నేను నచ్చనివారు చాలా మంది ఉండవచ్చు. నేను వచ్చాక జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చా. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. - సీఎం రేవంత్ రెడ్డి

**జిల్లాల పునర్విభజన కోసం ప్రత్యేక కమిటీ**
రాష్ట్రంలో త్వరలో జిల్లాల పునర్విభజన ఉంటుందన్న సీఎం, ఇందుకోసం రిటైర్డ్? జడ్జి నేతృత్వంలో ప్రత్యేక కమిటీ వేస్తామని తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తుందన్నారు. గతంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు అడ్డగోలుగా జరిగిందన్న సీఎం, జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, అందుకు అనుగుణంగా జిల్లాల పునర్విభజన చేయనున్నట్లు వివరించారు. ఈ క్రమంలోనే కొత్త జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదని, అందుకే మార్చినట్లు సీఎం పేర్కొన్నారు. రాచకొండ పేరు రాచరిక పాలనకు గుర్తుగా ఉందని మార్చామన్నారు. సికింద్రాబాద్ విషయంలో తాను వచ్చాక చేసిందేమీ లేదని, సికింద్రాబాద్ గతంలోనే జీహెచ్ఎంసీలో భాగంగా ఉందని స్పష్టం చేశారు.




## ముందస్తు సంక్రాంతి సంబరాలు

- మహిళలకు రంగవల్లుల పోటీలు,
- యువతకు క్రీడా పోటీలు

**టి మీడియా, జనవరి 12, అమరావతి :**
రాష్ట్రంలో ముందే సంక్రాంతి శోభ నెలకొంది. ఎక్కడికక్కడ ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రజలు సంప్రదాయ వస్త్రాలు ధరించి ఈ వేడుకల్లో పాల్గొంటున్నారు. మహిళలకు రంగవల్లుల పోటీలు, యువతకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. గంగిరెద్దుల సందడి, వారిదాసుల కీర్తనలతో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి.

**ముందస్తు సంక్రాంతి సంబరాలు**
రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్?ఆర్?కే టౌన్ షిప్ వారి ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ పాతపాడు శ్రీ సిటీ వైభవ్ వెంచర్‌లో భోగి మంటలతో సందడి చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్నారు. రకరకాల వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని వయసులవారు ఆటపాటలతో సందడి చేశారు. విజయవాడలో కమ్మవారి సంక్రాంతి సంబరాల్లో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. గంగిరెద్దులు, హరిదాసులు, కోడిపుంజులు, పొట్టేళ్లు, పుంగనూరు ఎద్దుల అందాల ప్రదర్శన ఆకట్టుకుంది. పిల్లలు గుర్రాలపై ఎక్కి కేరింతలు కొట్టారు. డప్పు కళాకారుల ప్రదర్శన, చిన్నారుల కూచిపూడి నృత్యం చూపరులను కట్టిపడేసింది.




**మహిళలకు ముగ్గులు, వంటల పోటీలు**
కృష్ణా జిల్లా హనుమంతపురంలో లింగమనేని యువసేన ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. అవనిగడ్డ శివారు బందలాయి చెరువు దగ్గర జనసేన ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు, వంటల పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, విజేతలకు బహుమతులు అందచేశారు. గన్నవరంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో సంక్రాంతి రైతు సంబరాలు ఆకట్టుకున్నాయి. జాతీయస్థాయి ఒంగోలు, పుంగనూరు, కపిల గోవుల అందాల పోటీల్లో రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున పశు పోషకులు పాల్గొన్నారు.
మహిళలకు ముగ్గుల పోటీలు

మిగతా 3లో..

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**టి మీడియా, జనవరి 12, హైదరాబాద్ బ్యూరో:**
రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన



మిగతా 3లో..

# బడ్జెట్‌లో వాస్తవ పరిస్థితులు ప్రతిబింబించాలి

- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్

**టీ మీడియా, జనవరి 12, ఢిల్లీ బ్యూరో :**



2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్?ను పార్లమెంట్?లో ప్రవేశపెట్టడానికి కేంద్రం సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, గణాంకాల గారడీలతో సరిపెట్టుకుంటుండా, వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా బడ్జెట్?ను ప్రతిపాదించాలని ఆయన పేర్కొన్నారు. కేవలం జీడీపీ అంకెలు గొప్పగా చూపిస్తే సరిపోదన్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధి కల్పన, సామాన్యుడి పొదుపు దారుణంగా పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు.ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం గణాంకాలతో ఆర్థిక వ్యవస్థ అంతా బాగుందనే భ్రమను కల్పిస్తోందని, ఈ బడ్జెట్‌తోనైనా ఆ అలాంటి ఆలోచనల నుంచి బయటకు రావాలని ఆయన సూచించారు. 2026-27 బడ్జెట్‌ను మరో ఇరవై రోజుల్లో పార్లమెంట్?లో ప్రవేశపెట్టనుందని, ఇదే సమయంలో 16వ ఆర్థిక సంఘం సిఫార్సులను ఈ బడ్జెట్ కచ్చితంగా ప్రతిబింబిస్తుందని రమేష్ పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్ల( 2026-27 నుంచి 2031-32) కాలానికి సంబంధించిన ఈ సిఫార్సులు కేంద్ర-రాష్ట్రాల మధ్య పన్ను ఆదాయాల పంపిణీ, రాష్ట్రాల మధ్య ఆ నిధుల కేటాయింపుకు నిర్దేశిస్తాయన్నారు. ఇప్పటికే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ బలవంతంగా తీసుకొచ్చిన 60:40 వ్యయ విధానంతో రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయన్నారు. ఇప్పుడు రాబోయే 16వ ఆర్థిక సంఘం కేటాయింపులు ఎలా ఉండబోతున్నాయని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయని చెప్పుకొచ్చారు. 16వ ఆర్థిక సంఘం తన నివేదికను 2025 నవంబర్ 17న సమర్పించింది. 2026-27 నుంచి 2031-32 వరకు పన్నుల వాటా ఎలా ఉండాలనేది అందులో ఉంటుంది. అయితే రాష్ట్రాలు ఇప్పటికే ఉపాధి హామీ పథకం నిధుల్లో కేంద్రం ఏకపక్షంగా తెచ్చిన 60:40 నిష్పత్తి నిబంధన రాష్ట్రాల మెడపై కత్తిలా మారింది. ఇప్పుడు పన్నుల వాటాలో ఇంకేం కోతలు పెడతారోనని రాష్ట్రాలు ఆందోళనలో ఉన్నాయి"

**మూడు ప్రధాన సవాళ్లు ఇవే**

భారత ఆర్థిక వ్యవస్థను ప్రధానంగా మూడు సమస్యలు పట్టి పీడిస్తున్నాయని జైరాం రమేశ్ విశ్లేషించారు. "కార్పొరేట్ కంపెనీలకు పన్ను మినహాయింపులు ఇచ్చారు. అవి భారీగా లాభాలు గడిస్తున్నాయి. అయినా సరే, అవి తిరిగి కొత్త పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టడం లేదు. పెట్టుబడులు రాకపోతే కొత్త ఉద్యోగాలు ఎలా వస్తాయి? దేశంలో గృహ పొదుపు రేట్లు గణనీయంగా పడిపోయాయి. మధ్యతరగతి ప్రజల చేతిలో డబ్బు నిలవడం లేదు. ఇది దేశ పెట్టుబడి సామర్థ్యాన్ని దెబ్బతీస్తోంది. దేశంలో సంపద, ఆదాయం, వినియోగంలో అసమానతలు అంతకంతకూ లోతుగా మారుతున్నాయి. ధనికులు మరింత ధనికులుగా, పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. ఈ అగాధాన్ని పూడ్చకపోతే ప్రమాదం తప్పదు" అని అన్నారు.కేవలం జీడీపీ వృద్ధి రేటును చూసి మురిసిపోవద్దని కాంగ్రెస్ నేత హితవు పలికారు. "అధిక జీడీపీ రేట్లు ఉన్నంత మాత్రాన సరిపోదు. అది ఉద్యోగాలను సృష్టించే వృద్ధి అయి ఉండాలి. పైన చెప్పిన మూడు సమస్యలను పరిష్కరించకపోతే, ఈ వృద్ధి రేటు నిలకడగా ఉండదు. అది గాలిలో దీపంలా ఆరిపోతుంది" అని జైరాం రమేశ్ హెచ్చరించారు.

**బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఇదే**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. జనవరి 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు మొదలవుతాయి. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న (ఆదివారం) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అయితే ఈసారి ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో తేదీపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. బడ్జెట్‌కు ముందు ఎకనామిక్ సర్వేను ప్రవేశపెడతారు.

## విజవేకానంద యూత్ ఆధ్వర్యంలో గ్రంథలయం ప్రారంభం

**టీ మీడియా,జనవరి12, ఎండపల్లి:**



యువతలో విజ్ఞానాన్ని,అధ్యయన ఆసక్తిని పెంపొందించాలనే ఉన్నత లక్ష్యంతో ఎండపల్లి మండల కేంద్రంలో సోమవారం వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నూతన గ్రంథలయం ఘనంగా ప్రారంభించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఈ గ్రంథలయాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోనే మొట్టమొదటిగ్రంథలయం కావడంతోస్థానిక విద్యార్థులు, యువకులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నూతన గ్రంథలయాన్ని స్థానిక సర్పంచ్ మారం సునీత జెలందర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సంఘ రమేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానిక స్థానికనాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ,స్వామి వివేకానంద ఆశయాల స్ఫూర్తితోప్రారంభమైన ఈగ్రంథలయం యువతకు సరైన మార్గదర్శకం చేస్తుందని,ఈ గ్రంధాలయానికి ప్రభుత్వం ధ్వార సొంత భవనం సంవత్సరం లోపే ఏర్పాటుచేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. తదానంతరం వివేకానందయూత్ సభ్యులు మాట్లాడుతూ, ఇంత పెద్ద మండల కేంద్రంలో గ్రంథలయం లేకపోవడం బాధాకరంఅనిగుర్తించి,గత ఐదు సంవత్సరాల నుండి గ్రంథలయం ఏర్పాటు కోసం ఎంతో కృషి చేశామని,ఈ రోజు తమ కల నేరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్రంథలయం ద్వారా గ్రామ ప్రజలందరికీ వార్తా పత్రికలు అందించడంతోపాటు, నిరుద్యోగుల కోసం కాంపిటేటివ్ బుక్స్ ,గ్రూప్స్ బుక్స్,నవలాలు కూడాఅందుబాటులోఉంచుతామని వివేకానంద యూత్ సభ్యులుతెలిపారు. పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు, పుస్తకప్రియులకు ఈగ్రంథలయం గొప్పవరంకానుందని, యువత ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎండపల్లి సర్పంచ్ మారం సునీత, ఉప సర్పంచ్ దాసరి కళ్యాణి, మాజీ సర్పంచ్ జెలందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మైలారం సతీష్, సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సంగ రమేష్,ఆయా గ్రామాల సర్పంచ్ లు జీ రెడ్డి మహేందర్ రెడ్డి,కందికట్ల అమృత రాజేష్, ఎంపీడీఓ కృపాకర్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ అన్వేష్, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్,స్థానిక జర్నలిస్ట్ లు గౌరిప్రభాకర్,బొడ్డు రాజేశం,తోడేటి మల్లేష్, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులుకు మారస్వామి, బంగారయ్య,) కుంట మల్లారెడ్డి, గడ్డంనందిరెడ్డి, మారం జగన్మోహన్ రెడ్డి,గూడరాం రెడ్డి, వివేకానంద యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## సమాజన్ని నడిపేది యువతే : ఎబివిపి

**టీ మీడియా ,జనవరి 12 ,పెద్దేరు:**

సోమవారంఅఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి ఆధ్వర్యంలో పెబ్బేర్ నగర కేంద్రంలో వివేకానంద జయంతి సందర్భంగా నగరంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం దగ్గర పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జనవరి 12 1863 వ సంవత్సరంలో జన్మించాడు . ఈ సమాజన్ని నడిపేది యువతే అని ఈ మాటను వంద సంవత్సరాల క్రితమే ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద అని అన్నారు లక్ష్యం చేరేవరకు ఆగకండి అని విద్యార్థి అంటే పుస్తకంతో పరిమితమైన వాడు కాదు అని దేశ భవిష్యత్తు మోసె యోధుడని ఆనాడు వివేకనంద చెప్పాడు కానీ విద్య వ్యాపారం అవుతుంది యువతను దారి తప్పించే శక్తులు పెరుగుతున్నాయి జాతీయ భావనను కించపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి ఇలాంటి సమయంలో వివేకానందున్నీ భావజాలంతో దేశభక్తితో విద్యార్థి సమస్యలపై పోరాడే ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మాత్రమే అని ఇనుప కండరాలు ఉక్కునరాలు వజ్ర సంకల్పం కలిగిన వంద మంది యువకులను ఇస్తే ఈ ప్రపంచాన్ని మార్చేస్తానని చెప్పిన వివేకానందుని మాట మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలి నేడు విద్యార్థి పరిషత్ వేలాది మంది విద్యార్థులు పెబ్బేర్




నడిబొడ్డు నుండి మనం సంకల్పం తీసుకొని ప్రతి పల్లెకు ప్రతి గుండెకు మన సంస్కృతి సాంప్రదాయాలు చేరేలా చూడాలని అన్నారు కావున దేశంలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు వివేకానందుని యొక్క జీవిత చరిత్ర తెలుసుకొని అతని యొక్క అడుగుజాడల్లో నడిచి దేశం కోసం సమాజం కోసం పాటుపడాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ సెక్యూరిటీ శివ ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి

**టీ మీడియా, జనవరి 12, సుల్తానాబాద్ :**



వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవంని ,పురస్కరించుకుని సుల్తానాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరంమాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింపచేయడం లో , యువశక్తిని చైతన్యపరచడం లో వివేకానందుడు కృషి అమూల్యం, . ఆయన సూక్తులు నిత్యం ఎంతోమందిలో స్ఫూర్తి అని ఈ భూగోళం ఉన్నంతవరకు ప్రతి ఒక్కరిలో ఏదో రూపంలో ఆయన స్ఫూర్తి నింపుతూనే ఉంటారు. కులాలు, మతాలు, వర్గాలుగా విడిపోయి కొట్టుకుంటున్న నేటి సమాజం వివేకానందుని సూక్తులతో మరోసారి జాగృతం కావాలి. భారతీయతత్వం, మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలగాలి. ఆ స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపాలి. అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్,ఏగొలపు శ్రీనివాస్, ఎల్లేంకి రాజు,మెండే శంకరయ్య,ఎర్రం సంతోష్ రెడ్డి, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి, నల్లవెల్లి శంకర్, గుడ్ల వెంకటేష్, చిట్టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, మేకల కిరణ్, మెంగాని కుమార్, పోగుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం

- డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్

**టీ మీడియా, జనవరి 12, మేడ్చల్:**




డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ దుండిగల్ సర్కిల్ కార్యాలయం నందు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినారు, ఈ కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10.30, నుండి మధ్యాహ్నం 1.00 వరకు నిర్వహిస్తామని, దుండిగల్ సర్కిల్ పరిధిలో ఉన్నవారు మీ సమస్యలను ఈ ప్రజావాణి ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సూచించినారు, ఈ కార్యక్రమంలో ఏసీబీ శ్రీనివాసులు, ఏఎంసి నగేష్ బాబు, బి లక్ష్మయ్య , అసిస్టెంట్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్ పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ భూమి పూజ

**టీ మీడియా, జనవరి 12, టేక్మాల్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరదిలోని వేల్పుగొండ గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన చేసేందుకు ఆత్మానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ రాజయోగి వెంకటస్వామి దివ్య ఆశీస్సులతో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ సభ్యులు, గ్రామ సర్పంచ్, ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణం ముందు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు బ్రాహ్మణ పండితులతో కొబ్బరికాయ కొట్టి భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వరకు విగ్రహ ప్రతిష్టాపన పూర్తిచేస్తామని హిందూ యువత తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరుడి దాస్, ఉప సర్పంచ్, ఎంపీ సుధాకర్, వార్డు సభ్యులు శ్రీహరి,గ్రామ రాఘవేందర్, పెద్దలు శరత్ చంద్ర దేశ్ పాండే, అంజాగౌడ్, రాములు, నర్సింలు, ఆగమయ్య, తుమ్మలేశం, కృష్ణ,శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ అధ్యక్షులు జ్ఞానాజీగారి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు,ఎంపీ రామకృష్ణ, సభ్యులు రవీందర్, మల్లేశం రాములు కృష్ణ నాగరాజుగౌడ్, శేఖర్, వెంకటేశం, ప్రహ్లాద్, మల్లేశం, బేతయ్య, దుర్గేష్, శ్రీకాంత్, శేఖర్, నాగరాజు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



## ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలి

- కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్

**టీ మీడియా, జనవరి 12, పెద్దపల్లి:**



ఎస్సారెస్పీ డీ--83 ఉపకాల్వ ఆర్ఎస్‌డీ4ను వెంటనే మరమ్మత్తులు చేపట్టి కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని ఆకుల స్వామి వివేక్ పటేల్, బిసి జే ఎస్ సి రాష్ట్ర కన్వీనర్, రాజేందర్ నేత,డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేసిన అనంతరం ఆకుల స్వామి మాట్లాడుతూ, కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చిట్టచివరి గ్రామాలైన జాఫర్‌ఖాన్‌పేట, పెద్దరాతిపల్లి, ఇద్దులాపూర్ రైతులకు ఎస్సారెస్పీ సాగు నీరు అందడం లేదని, ఉపకాల్వకు మరమ్మత్తులు చేపట్టి, పిచ్చిమొక్కలను తొలగించి రెండోవిడుతలోనైనా నీళ్లు అందేలా చూడాలని, అధికారులను విజఅబశ్రీశ్రీప్తి చేశారు. లేని పక్షంలో, రైతుల పక్షాన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రాజేందర్‌నేత మరియు రైతులు పాల్గొన్నారు.

## ట్రంప్-మోడీ మధ్య మంచి సంబంధాలు

- అమెరికా రాయబారి కీలక వ్యాఖ్యలు

**టీ మీడియా, జనవరి 12, ఢిల్లీ బ్యూరో :**



ట్రంప్ సన్నితుడు సెర్గియో గోర్ (38) భారతదేశంలో అమెరికా రాయబారిగా నియమితులయ్యారు. గత నవంబర్‌లో ఆయన నియమితులయ్యారు. తాజాగా ఆయన భారతదేశంలో రాయబారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికా రాయబారిగా భారత్‌లో ఉండటం చాలా బాగుందని తెలిపారు. ఈ అద్భుతమైన దేశానికి స్పష్టమైన లక్ష్యంతో వచ్చినట్లు చెప్పారు. రెండు దేశాల మధ్య సంబంధాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లేందుకు వచ్చినట్లు వెల్లడించారు. ప్రధాని మోడీతో ట్రంప్‌కు మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. త్వరలోనే ట్రంప్ భారతదేశాన్ని సందర్శిస్తారని ఆశిస్తున్నానన్నారు. అది ఒకటి, రెండు సంవత్సరాల్లో జరగొచ్చని చెప్పుకొచ్చారు. పతంగుల పండుగలో సందడి చేసిన మోడీ, ఛాన్సలర్ మెర్జ్ఇక వచ్చే నెలలో పాక్స్ సిలికాలో పూర్తి సభ్యుడిగా చేరడానికి భారత్‌ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రకటన చేయడానికి చాలా సంతోషిస్తున్నట్లు చెప్పారు. అమెరికాలో గత నెలలో ప్రారంభమైన పాక్స్ సిలికా కొత్త చొరవను తీసుకొస్తుందన్నారు. గత నెలలో జపాన్, దక్షిణ కొరియా, యునైటెడ్ కింగ్‌డమ్, ఇజ్రాయెల్ ఉన్నాయి. ఇప్పుడు పూర్తి సభ్యుడిగా చేరడానికి భారతదేశాన్ని అమెరికా ఆహ్వానించింది.. వెనిజులా అధ్యక్షుడిగా ప్రకటనపాక్స్ సిలికా అనేది కీలకమైన ఖనిజాలు, ఇంధన, ఇన్‌ఫుట్‌ల నుంచి అధునాతన తయారీ, సెమీకండక్టర్లు, ఏఐ అభివృద్ధి, లాజిస్టిక్ వరకు.. సాంకేతికకు అవసరమైన సిలికాన్ సరఫరా గొలుసును సురక్షితంగా.. పటిష్టంగా నిర్మించేందుకు ప్రారంభించిన వ్యూహాత్మక కార్యక్రమం. ఇది ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ూ× మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ వంటి కీలక రంగాలకు అవసరమైన ముడి ఖనిజాలు, శక్తి, తయారీ ప్రక్రియలను కవర్ చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికత అభివృద్ధిలో భద్రత, స్థిరత్వాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

## పతంగుల పండుగకు హైదరాబాద్

- నేటినుంచి అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్

**టి మీడియా, జనవరి 12, హైదరాబాద్ బ్యూరో :**



సంక్రాంతి సంబరాలను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు హైదరాబాద్ సిద్ధమైంది. జనవరి 13 నుంచి 15వ తేదీ వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఫెస్టివల్ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నగరవాసులను రంగుల ప్రపంచంలోకి తీసుకెళ్లనుంది. ఈ కైట్ ఫెస్టివల్‌కు ప్రపంచంలోని పలు దేశాల నుంచి ప్రముఖ కైట్ ఫ్లయర్స్ హైదరాబాద్‌కు రానున్నారు. విదేశాల నుంచి వచ్చే అతిథులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.ూఖఅవవజూ: రామ్ చరణ్ తో ఛాన్స్ వస్తే ర్యాంపే.. కొరియోగ్రాఫర్ సందీప్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్..!ఈ ఏడాది ఫెస్టివల్‌లో ప్రత్యేక ఆకర్షణగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిలవనుంది. జనవరి 16, 17, 18 తేదీలలో ఈ హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్ట్ నిర్వహించనుండగా.. ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఆకాశంలో ఎగిరే బెలూన్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనున్నాయి. మరోవైపు ఆధునిక టెక్నాలజీకి వేదికగా డ్రోన్ ఫెస్టివల్ కూడా నిర్వహించనున్నారు. జనవరి 16, 17 తేదీలలో గచ్చిబౌలి స్టేడియంలో ఉదయం 9.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ డ్రోన్ ఫెస్ట్ జరగనుంది. వినూత్న డ్రోన్ షోస్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ వేడుకలకు అందరూ ఆహ్వానితులే. ముఖ్యంగా చెప్పుకోదగిన విషయం ఏమిటంటే.. ఈ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్స్‌ను పూర్తిగా ఉచితంగా నగరవాసులు, పర్యాటకులు ఆస్వాదించవచ్చు. రంగులు, రుచులు, టెక్నాలజీ మేళవించిన ఈ హైదరాబాద్ కైట్ ఫెస్టివల్ సంక్రాంతి వేడుకలకు మరింత అబ్బురపరచనుంది.




## టీ మీడియా క్యాలండర్ ఆవిష్కరణ

### ప్రజల గొంతుకగా టీ మీడియా

- తహసిల్దార్ తులసి రామ్

**టీ మీడియా, డిసెంబర్ 12, టేక్మాల్ ప్రతినిధి:**



టేక్మాల్ మండల కేంద్రంలో టీ మీడియా దినపత్రిక మండల రిపోర్టర్ సాయిబాబా ఆధ్వర్యంలో రూపొందించిన 2026 టీ మీడియా దినపత్రిక క్యాలండర్‌ను టేక్మాల్ తహసిల్దార్ తులసిరామ్, ఎంపీడీవో రియాజ్ దిన్, డిప్యూటీ తాసిల్దార్ కిషోర్, ఆర్ ఐ సాయి శ్రీకాంత్, స్థానిక విలేకరులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ. టీ మీడియా దినపత్రిక ప్రజాసమస్యలను నిర్భయంగా వెలుగులోకి తెస్తూ, సామాన్యుల గొంతుకగా నిలుస్తోందని ఆయన ప్రశంసించారు. సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ప్రజలకు నిజాయితీగా చేరవేయడమే పత్రికల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఆ బాధ్యతను టీ మీడియా దినపత్రిక సమర్థవంతంగా నిర్వర్తిస్తోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే విషయంలో పత్రికల పాత్ర అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ కృష్ణవేణి. సర్వేయర్ సందీప్, మండల పత్రిక విలేకరులు సాయిలు, కృష్ణ, రాములు, రాజు, నాయక్, వసంత్ కుమార్, మల్లేశం, అశోక్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.




## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**టీ మీడియా, జనవరి 12, ఖమ్మం**

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లాలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించి పలు సందేశాలు యువతరంకు ఇచ్చారు. వివేకానందకు యువత దేశానికి ఆదర్శం. భారతదేశ గతిని మార్చగల శక్తివంతులు గల యువత ఉన్నారు.యువతకు స్ఫూర్తినిచ్చినవాడు స్వామి వివేకానంద కావున ఆయన జన్మదినం నాడు జాతీయ యువజన ఉత్సవముగా జరుపుకోవడం జరుగుతుంది. వివేకానందుడు ఏకసంధాగ్రహి భగవద్గీతను పూర్తిగా అధ్యయనం చేసి అమలు చేసిన మహానుభావుడు ఆశయం లేని వాడు అసలైన పేదవాడు అని వివేకానందుడు చెప్పాడు. నిరాశ, నిస్పృహ,భయభ్రాంతిలో ఉన్నప్పుడు యువతకు వివేకానందుడి జీవితం ఆదర్శం. ఆయన రచించిన పుస్తకాలు చదవాలి. వారు చెప్పిన కొన్ని సూక్తులు కోపంతో మాట్లాడితే గుణాన్ని కోల్పోతావు. అధికంగా,అనవసరంగా మాట్లాడితే ప్రశాంతత కోల్పోతావు, అర్థాన్ని కూడా కోల్పోతావు.మీకు కుదిరితే ఒకరి సంతోషానికి కారణం కావాలి,కానీ కన్నీళ్లకు కారణం కారాదు అహంకారంతో మాట్లాడితే పేరును కోల్పోతారు.అబద్ధాలు మాట్లాడితే పేరు కోల్పోతావు. ఆలోచించి మాట్లాడితే ప్రత్యేకతతో జీవిస్తావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ జి సూర్యప్రకాష్ రావు, కోశాధికారి ఏ గోవర్ధనరావు, సత్యనారాయణ రెడ్డి, మూలగుండ్ల శ్రీహరి,కేదాసు నరసయ్య, రాయల వెంకటేశ్వర్లు, జె.ఆర్‌సి/వైఆర్‌సి కోఆర్డినేటర్ జి.నాగేశ్వరరావు, పి.సుధాకర్, జి.వెంకటేశ్వర్లు, రామస్వామి, అనాసి రాధాకృష్ణ, కృష్ణమూర్తి, ఇతర మేనేజింగ్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

